DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, డిసెంబర్ 13, 2025

# ముక్కోటి ఏకాదశి గోడపత్రికలు ఆవిష్కరణ

- ఈ నెల 29, 30 తేదీల్లో తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం
- భక్తులకు పూర్తి సమాచారం అందించాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశం
- రాష్ట్రమంతటా ప్రచారం చెయ్యాలి

5 లో







- కృష్ణ దొర విజయం వెనుక వెంకట్రావు కష్టం
- పార్టీలన్నీ ఒక వైపు తెల్లం ఒక వైపు
- ఒంటిద్దు పోకడతో వెళ్ళేడన్నారు
- ఒంటి చేత్తో గెలిపించేసేడు
- మరోసారి తనేంటో నిరూపించాడు
- బిఆర్ఎస్ కంచుకోటను బద్దలు కొట్టాడు
- అధిష్టానానికి బహుమతిగా ఇచ్చాడు
- పొంగులేటి మాట నిలబెట్టాడు
- భారీ విజయం తన ఖాతాలో వేసుకున్నాడు
- అభ్యర్థిని ఎన్నుకున్న నాటి నుండి విజయం వరించేదాక వదల్లేదు
- ఇన్నాళ్లు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క
- వెంకట్రావు మాట తప్ప, వర్గ పోరు ఊసే లేదు,
- ఎమ్మెల్యే స్వింగ్‌లో ఉన్నాడు అందరినీ సైడ్ చేసేసేడు

# పూనెంకే పట్టం

## ఫలించిన తెల్లం వ్యూహం



సుదీర్ఘ విరామం తర్వాత తొలి విడత పంచాయితీ ఎన్నికలలో భాగంగా భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ పోరులో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని నమోదు చేసి సర్పంచ్ అభ్యర్థిగా పూనెం కృష్ణ దొరకు భద్రాచల వాసులు పట్టం కట్టారు,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రత్యర్థుల వ్యూహ ప్రతి వ్యూహాలను తిప్పి కొట్టి భద్రాచలం లో విజయ దుందుభి మోగించారు.అంతేకాదు భద్రాచలం అంత ఒక వైపు తెల్లం ఒక వైపు అనేలా జరిగిన పోరులో తెల్లం విజయకేతనం ఎగరవేశారు. అభ్యర్థిని ఎన్నుకున్నప్పటి నుండి విజయం వరించేదాకా వెంటే ఉండి ముందుకు నడిపించి సర్పంచ్ గా గెలిపించేసేడు.. దీంతో వెంకట్రావు పై నమ్మకం ఇటు ప్రజల్లోను అటు రాజకీయ విశ్లేషకుల్లో బాగా పెరిగింది అని చెప్పవచ్చు.. అభ్యర్థిని ఎన్నుకునే విషయంలో ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని ఒంటెద్దు పోకడ తో పోతున్నాడని ఆ పార్టీలో నాయకులే పెదవి విరిచిన పట్టించుకోకుండా ఒంటి చేత్తో గెలిపించి తానేంటో నిరూపించేసేడు.. ఈ విజయంతో తెల్లం తెలివి తెలివితేటలకి అందరూ నోర్లు మూతబడ్డాయనే తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికీ తెల్లం సర్పంచ్ ని గెలిపించి పొంగులేటి మాట నిలబెట్టేడు అధిష్టానానికి విజయాన్ని బహుమతిగా ఇచ్చాడు.. ఎంతో మంది పరోక్షంగా విమర్శలు చేసినప్పటికీ వాటిని ఏ మాత్రం పట్టించుకోకుండా వ్యవహరించిన తెల్లం తీరు రాజకీయ నిపుణుడని తలపించింది అని విశ్లేషకులు భావిస్తున్నారు.

భద్రాచలం, (డిడి 9 వార్త)

2 లో

# 6 నెలలుగా ప్రధాన రహదారి పై వెలగని వీధి దీపాలు

- ముక్కోటి ఏకాదశి ముంగిటైనా వీధి లైట్లు మరమ్మతు చేయండి
- పట్టించుకోని పంచాయతీ అధికారులు
- చీకట్లో రోడ్లు దాటేందుకు పాద చారులకు ఇబ్బందులు



10 లో



- పనుల నత్తనడకపై
- అసంతృప్తి వ్యక్తంచేసిన మంత్రి పొంగులేటి
- జంపన్నవాగులో ఇసుకపనుల పై ఆగ్రహం
- మేడారం లో మంత్రుల సుడిగాలిలా పర్యటన

# వేటుపడనుందా?

## పెద్దసార్ పై మంత్రి సీరియస్

## మేడారం పనుల్లో వేగం పెంచాలని ఆజ్ఞ

9 లో

మహాజాతర సమీపిస్తున్నా పనులు మాత్రం నత్త నడకన సాగడం పై వరంగల్ ఉమ్మడి జిల్లాల ఇంచార్జి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు శుక్రవారం మేడారం సందర్శనలో భాగంగా గద్దెలపనులను ఒకొక్కటిగా పరశీలించారు, పనుల్లో వేగంలేదని ఎన్ని సార్లు హెచ్చరించిన అధికారుల తీరు మారక పోవడం పై మంత్రి అసంతృప్తి ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది కూలీలు సరిపడకపోతె అధికంగా తెప్పించామని రెండురోజుల కిందట జీల్లాకలెక్టర్ ఆదేశించారు కథా? ఏమైందని ప్రశ్నించారు ఆలస్యం ఎందుకుచేస్తున్నట్లు మతలబు ఏమిటో తెలియడం లేదన్నారు ప్రహరీగోడ పనులు అసంపూర్తిగ ఉండటం ఆశ్చర్యం వేస్తుందన్నారు

ఏటూరునాగకరం క్రైం, డిడి9 వార్త



# పూనెంకే పట్టం

## ఫలించిన తెల్లం వ్యూహం



- కృష్ణ దొర విజయం వెనుక వెంకట్రావు కష్టం
- పార్టీలన్నీ ఒక వైపు తెల్లం ఒక వైపు
- ఒంటిద్దు పోకడతో వెళ్ళేడన్నారు
- ఒంటి చేత్తో గెలిపించేసేడు
- మరోసారి తనేంటో నిరూపించాడు
- బిఆర్ఎస్ కంచుకోటను బద్దలు కొట్టాడు
- అధిష్టానానికి బహుమతిగా ఇచ్చాడు
- పొంగులేటి మాట నిలబెట్టాడు
- భారీ విజయం తన ఖాతాలో వేసుకున్నాడు
- అభ్యర్థిని ఎన్నుకున్న నాటి నుండి విజయం
- వరించేదాక వదల్లేదు
- ఇన్నాళ్లు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క
- వెంకట్రావు మాట తప్ప, వర్గ పోరు ఊసే లేదు,
- ఎమ్మెల్యే స్వింగ్ లో ఉన్నాడు అందరినీ సైడ్ చేసేసేడు

**భద్రాచలం, (డిడి 9 వార్త)** రాష్ట్రంలో మొదట విడత పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ 90 శాతం కైవసం చేసుకుంది ఈ క్రమంలో భద్రాచలం లో జరిగిన పంచాయితీ ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలు తలపించేల సాగాయి ఉత్కంఠతతో జరిగిన ప్రచారంలో కాంగ్రెస్ బిఆర్ ఎస్ మధ్య ఇరు పార్టీల పోటీ రసవత్తరంగా మారింది అనే లెక్కలను తారుమారు చేసి కాంగ్రెస్ ఏకదాటిగా ఎడ తెరిపి లేకుండా పంచాయితీ లో ఉన్న అన్ని వార్డులను సునాయాసంగా సొంతం చేసుకుని వార్ ని వన్ సైడ్ చేసేసింది,బిఆర్ఎస్ కనీసం పోటీ ఇవ్వలేకుండా పోయింది, భద్రాచలం కమ్యూనిస్ట్ ల కంచు కోట గా ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ మొదట కుంజా సత్యవతి గెలవడం అప్పుడు వేవ్ మీద పోయింది ఆ తరువాత మళ్లీ సున్నం రాజయ్య ని గెలిపించి మళ్లీ కమ్యూనిస్ట్ లకే పట్టం కట్టారు ఆ తర్వాత పొదెం వీరయ్య గెలవడం సంచలనం కాగా అప్పటి రాజకీయ సమీకరణాలను బాగా అధ్యయనం చేసిన ప్రస్తుత శేషనసభ్యులు తెల్లం వెంకటరావు బిఆర్ఎస్ నుండి గెలుపొంది ఒక సంచలనాలకు వేదికగా నిలిచారు.ఆ సమయంలో భద్రాచలంని బిఆర్ఎస్ కంచుకోటగా మారిందన్న విధంగా సమీకరణాలు వెలువడినాయి. అలాంటి కంచుకోట కాంగ్రెస్ కైవసం అయ్యింది,భద్రాచలం లో తెల్లం పాగా వేసేడు.బిఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వలస వచ్చిన నేపథ్యంలో తెల్లం బిఆర్ ఎస్ ను ఖాళీ చేసేరా అనేలా ఇచ్చిన పంచాయితీ ఎన్నికల తీర్పు బిఆర్ఎస్ కి నిద్రపట్టకుండా చేస్తున్నాయి.ఇదే వేవ్ కొనసాగితే రాబోయే ఎం పి టీ సి & జెడ్ పి టి సి ఎన్నికలు సైతం కాంగ్రెస్ ఖాతా లో వేసుకోవచ్చని చెప్పడం లో అతిశయోక్తి ఏమీలేదు అంటున్నారు.దీనికి తోడు ఇప్పుడు గెలుపొందిన సర్పంచ్ వార్డ్ మెంబర్లు బాసటగా నిలిచి మరింత బలంగా ముందుకు సాగితే బిఆర్ఎస్ కి గడ్డు కాలం తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు.

### వార్ వన్ సైడ్...
### క్లీన్ స్వీప్ దిశగా ఫలితాలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కాంగ్రెస్ అభ్యర్థులకు వచ్చిన భారీ మెజార్టీ ఓట్లు ఆరంభం నుంచే ప్రత్యర్థుల శిబిరంలో దడ పుట్టించాయి. ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ దిశగా దూసుకుపోతూ, చాలా సంవత్సరాల తర్వాత భద్రాద్రి గడ్డపై చారిత్రక విజయాన్ని సొంతం చేసుకుంది. మేజర్ సర్పంచ్ పీఠం కాంగ్రెస్ వశమైంది.అలాగే మొత్తం 20 వార్డులకు గాను, అత్యధికంగా 16 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొని తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. భద్రాద్రిపై విజయకేతనం ఎగురవేయడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో, కార్యకర్తల్లో నూతనోత్సాహం, జోష్ వెల్లివిరిసింది. ఈ విజయంతో స్థానికంగా కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరిగినట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయం ప్రజలు కాంగ్రెస్ పట్ల, స్థానిక నాయకత్వం పట్ల ఉంచిన నమ్మకానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.



# మంథని నియోజకవర్గం లో నాలుగు మండలాల సర్పంచ్ లు వీరే

**మంథని డిసెంబర్ 12 (డిడి 9 వార్త);**

- **ముత్తారం మండలం**

1. బొంతల అన్నపూర్ణ (అడని శ్రీ రాంపూర్)
2. రాపెల్లి రాజయ్య (దరియాపూర్)
3. మెంగాని సమత (హరిపురం)
4. తాని ప్రభాకర్ (ఇప్పులపల్లి)
5. గడ్డం రాజేశం (జిల్లల్లపల్లి)
6. పెగడ కుమార్ (కేశనపల్లి)
7. నక్క రాజేశ్వరి (ఖమ్మంపల్లి)
8. అత్తే చంద్రమౌళి (లక్కారం)
9. చిలువేరు జ్యోతి (మచ్చుపేట)
10. సుదాటి రవిందర్రావు (ముత్తారం)
11. బియ్యని శివ (మైదబండ)
12. పోతుపెద్ది కవిత (ఓడేడు)
13. చొప్పరి సంపత్ (పారుపల్లి)
14. ఊట్ల చరణ్ (పోతారం)
15. ఇండ్ల కృష్ణవేణి (సీతంపేట)

**కమాన్ పూర్ మండలం**

1. శీలారావు మల్లయ్య (గొల్లపల్లి)
2. జంగిలి పోచాలు (గుండారం)
3. పోలుదాసరి వనిత (జూలపల్లి)
4. రంగు సత్యం (కమాన్ పూర్)
5. పొనగంటి కుమార్ (నాగారం)
6. పల్లె నారాయణ (పెంచికల్పేట)
7. బొంగాని సదయ్య (పేరపల్లి)
8. గుమ్మడి శ్రీనివాస్ (రొంపికుంట)
9. బంగారు కళ్యాణి (సిద్దిపల్లి)

**రామగిరి మండలం....**

1. ఇల్లందుల సంజీవ్ (ఆదివారంపేట)
2. మంథని చంటి (బేగంపేట)
3. కన్నూరి రవిందర్ (బుధవారంపేట)
4. కొండ మంజుల (చందనాపూర్)
5. తాండ్ర యమున (జిల్లారం)
6. రేండ్ల శారద (కల్వచర్ల)
7. వనం రామచంద్రారావు (లద్నాపూర్)
8. వీరగోని రమాదేవి (లొంకకేసారం)
9. ముసుకుల నరేందర్రెడ్డి (ముస్త్యాల)
10. కొండవేన దివ్య(రజిత) (నాగేపల్లి)
11. కొద్ద మౌనిక కుమార్ (నవాబ్పేట)
12. చిందం నుహేశ్ (పన్నూర్)
13. పెద్దంపేట (కోర్టు స్టే)
14. పుల్లే భాగ్యలక్ష్మి (రాజాపూర్)
15. పల్లె ప్రతిమ (రత్నాపూర్)
16. ముస్కుల నరేందర్రెడ్డి (సుందిళ్ల)

**మంథని మండలం**

1. గట్టు దామోదర్ (అడవిసోమన్ పల్లి)
2. పెయ్యల సురేష్ (అక్కెపల్లి)
3. జాడి రామస్వామి (ఆరెంద)
4. ఆరిపిల్లి శ్రీనివాస్ (బెస్తపల్లి)
5. బాగొండు స్వరూప (బట్టుపల్లి)
6. పోగుల లావణ్య (బిట్లుపల్లి)
7. గోపు సంతోష్ (చిల్లపల్లి)
8. నాగుల శారద (చిన్న ఓదాల)
9. నడిపెద్ది కృష్ణశ్రీ (దుబ్బపల్లి)
10. బొడ్డు రజిత (ఎగ్లాస్పూర్)
11. తొంబురపు సుజాత (గద్దలపల్లి)
12. కారెంగుల సుధాకర్ (గాజులపల్లి)
13. మేడ ఓదక్క (గోపాలపూర్)
14. చెరుకుతోట సురేష్ (గుమునూర్)
15. దండవేన సంధ్య (గుంజపడుగ)
16. కనవేన కొమురయ్య (కాకర్లపల్లి)
17. గుడిసె గట్టయ్య (కన్నాల)
18. సంఘం అరుణ (ఖానాపూర్)
19. మేరుగు సురేశ్ (ఖాన్సాయిపేట)
20. ఇసంపెల్లి లక్ష్మి (లక్కేపూర్)
21. పతంగి లక్ష్మన్ (మైదుపల్లి) ఏకగ్రీవం
22. పొట్ల లక్ష్మి (మల్లారం)
23. లక్కాకుల సత్యనారాయణ (మల్లెపల్లి)
24. బెల్లంకొండ శ్రీదేవి (నాగారం) ఏకగ్రీవం
25. సతారి లత (నాగారం పల్లి)
26. గుమ్మడి నర్సయ్య (నాగేపల్లి)
27. ఎడ్ల ఆదిత్య (పోతారం)
28. కన్నూరి రాజబాబు (పుట్టపాక)
29. కనవేన స్వప్న (రచ్చపల్లి)
30. గోదారి లక్ష్మి (సిరిపురం)
31. ఆర్ల నాగరాజు (సూరయ్యపల్లి)
32. దొబ్బల రమేష్ (తోటగోపయ్యపల్లి)
33. కాశిపేట వెంకటమ్మ (ఉప్పట్ల)
34. తోట పోచయ్య (వెంకటాపూర్)
35. కొండ ప్రేమలత (విలోచవరం)

# నాగేపల్లిలో సర్పంచ్‌గా కొండవెన దివ్య (రజిత) సుధాకర్ యాదవ్ విజయం

- **నన్ను నమ్మి గెలిపించారు... అభివృద్ధి చేసి చూపెడుతా" — నూతన సర్పంచ్ హామీ**

**మంథని డిసెంబర్ 12 (డిడి 9 వార్త);**
రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి జరిగిన ఎన్నికల్లో కొండవెన దివ్య (రజిత) సుధాకర్ యాదవ్ ఘన విజయం సాధించారు. గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ముందున్న ఐదేళ్లలో గ్రామ అభివృద్ధిని స్పష్టంగా చూడగలిగేలా పని చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

ఎన్నికల ఫలితం వెలువడిన వెంటనే గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. మద్దతుదారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో చేరి దివ్యను అభినందించారు.

**ఈ సందర్భంగా సర్పంచ్ దివ్య మాట్లాడుతూ—**

"నన్ను నమ్మి గెలిపించారు... ఆ నమ్మకానికి ఎట్టి పరిస్థితుల్లోనూ మచ్చ రానీయను. గ్రామం ఏ విషయంలోనూ వెనుకబడకుండా అభివృద్ధి చేసి చూపెడుతా. తాగునీరు, రహదారులు, స్ట్రీట్స్ లైటింగ్, మురుగునీటి పారుదల—ప్రతి అంశం నా ప్రాధాన్యతలో ఉంటుంది" అని ప్రకటించారు. సమాజంలో అందరికీ అందుబాటులో ఉండే సర్పంచ్‌గా పనిచేస్తానని, గ్రామంలోని ప్రతి వర్గాన్ని కలుపుకొని పారదర్శక పాలన అందిస్తానని ఆమె స్పష్టం చేశారు.

నాగేపల్లి ఎక్స్ రోడ్ అభివృద్ధి దిశగా తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజలతో చర్చించి, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు.

కొండవెన దివ్య విజయం గ్రామ ప్రజల్లో నూతన ఆశలను రేకెత్తించింది. రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి ఎలా రూపుదిద్దుకుంటుందో చూడాలని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచనల మేరకు

# గ్రామాలను మరింత అభివృద్ధి పథంలోకి నడిపిస్తాం....

- **నూతనంగా గెలుపొందిన సర్పంచ్ వార్డు సభ్యులు...**



**మంథని డిసెంబర్ 12 (డిడి 9 వార్త);**
మంథని నియోజకవర్గంలో జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వరుస విజయాలు సాధించారు. గెలుపు అనంతరం కొత్తగా ఎన్నికైన పలువురు సర్పంచ్‌లు ఉపసర్పంచ్ లు వార్డు సభ్యులు శుక్రవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు అందించారు.

ఈ సందర్భంగా విజేతలైన సర్పంచ్‌లు మాట్లాడుతూ, మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు సూచించిన అభివృద్ధి లక్ష్యాలను గ్రామాల్లో అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రజలు విశ్వసించి గెలిపించిన ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వహించి గ్రామాల పురోగతికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, పార్టీ అగ్రనాయకుల ఆశయాలకు అనుగుణంగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామానికి మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక దృష్టి ఉందని, సర్పంచ్‌లు ప్రజల సమస్యలను చురుకుగా పరిష్కరించి అభివృద్ధి ఫలాలు అందించాలని సూచించారు. సర్పంచ్ ఎన్నికల విజయాలతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. నాయకులు-కార్యకర్తలు ఏకగ్రీవంగా పనిచేస్తే గ్రామీణ స్థాయి అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా అభిప్రాయపడుతున్నారు.



# ఎమ్మెల్యే ను కలిసిన... సర్పంచ్ & ఉప సర్పంచ్ లు

**మణుగూరు.డిసెంబర్12 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం,ప్రజా భవన్ లో పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీ కి జరిగిన ఎన్నికలలో గెలిచిన సర్పంచ్ కలబోయిన మాధవరావు ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ గార్లు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసి సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో మంచి సుపరిపాలన అందించాలని వారికి సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు,సీనియర్ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, సామా శ్రీనివాసరెడ్డి, ఎస్ గణేష్ రెడ్డి ,AM చారీ,బొజ్జా త్రిమూర్తులు, MD యాకూబ్ అలీ, బుర్ర సదానందం, నీలకంఠేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, మహిళా కమిటీ సభ్యులు ఆముదాల సరస్వతి, వేముల స్వరూప, మంగమ్మ, దేవి, మౌనిక, సరస్వతి తదితరులు పాల్గొన్నారు..



# ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్"పై ఎస్.బి.ఐ. అధికారుల ప్రచారం

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 13:**

సైబర్ నేరాలను అరికట్టడానికి "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేర ఎన్టీపిసి ఎస్.బి.ఐ. బ్యాంకు అధికారులు శుక్రవారం బ్యాంకు ప్రాంగణంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా ప్రాంతీయ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్ హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంకు నుంచి సిబ్బంది ఎవరుకూడ నేరుగా ఫోన్ చేయరని, బ్యాంకు కు సంబందించిన విషయాలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. ఓటీపిలు గొప్యంగా ఉంచుకోవాలని, ఎవరికీ షేర్ చేయవద్దని, తెలియని లింక్ లను ఓపెన్ చేయవద్దని కోరారు. ఏమైనా పొరపాటు జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకుల చీఫ్ మేనేజర్ లు, సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు

# రేగల్ల పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్‌గా బాడిస పార్వతి ...

**పినపాక,కరకగూడెం డిసెంబర్ 12 (డి డి 9 వార్త)**



కరకగూడెం మండలంలోని రేగల్ల గ్రామ పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ పదవికి జరిగిన ఎన్నికల్లో బాడిస పార్వతి 74 ఓట్ల తో ఘన విజయం సాధించారు. స్థానిక సమస్యలను అర్థం చేసుకుని ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు వచ్చిన పార్వతి గ్రామస్తులు విస్తృత మద్దతు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో గ్రామంలోని నీటి సమస్యలు, రహదారి అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్‌లైట్లు, స్వచ్ఛ గ్రామ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పారదర్శక అమలు వంటి అంశాలను అజెండాగా పెట్టి ప్రజలకు తెలిపారు . ఇంటింటికీ పర్యటించి ప్రజలను కలుసుకుంటూ వారి అభ్యర్థనలను శ్రద్ధగా విన్న ఆయనకు ఓటర్లు విశ్వాసం చూపారు.పోలింగ్ రోజు గ్రామ ప్రజలు భారీగా తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కౌంటింగ్ పూర్తయ్యే సరికి స్పష్టమైన ఆధిక్యంతో బాడిస పార్వతి సర్పంచ్‌గా ఎన్నిక కావడంతో ఆయన అనుచరులు, గ్రామస్తులు సంబరాలు జరిపారు. రేగల్ల గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, అందరికీ సమాన న్యాయం తన లక్ష్యమని కొత్త సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ పార్వతి ఆమెను గెలిపించినందుకు వారు గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి..

- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి..
- మొదటి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రభంజనం..
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



**మంథని డిసెంబర్ 12 (డిడి 9 వార్త);**

పెద్దపల్లి నియోజకవర్గం జూలపల్లి మండలంలోని నాగులపల్లి మరియు జూలపల్లి గ్రామాల్లో అలాగే ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ మరియు నారాయణపల్లి కట్టకిందపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా గ్రామాల్లో ప్రచారం చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు

ముందుగా ఎమ్మెల్యే విజయరమణ రావు గ్రామాల్లో గడపగడపకు వెళ్తూ బ్యాలెట్ నమూనాను చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ తోనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందని గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధ్యేయంగా పని చేస్తున్నామని కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చునని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. జూలపల్లి మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా ఒడిదుడుకులను ఎదుర్కొంటూనే అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్ల పై బోనస్, కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ఎన్నో ప్రజా ఉపయోగ పనులను తాము అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు అన్నారు. జూలపల్లి మరియు ఎలిగేడు మండలాల్లో నూతనంగా రోడ్లను అభివృద్ధి పరుస్తూ ప్రజలకు అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రొంపి కుంట సర్పంచ్, ఉప సర్పంచ్లకు సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ఎస్ అన్వర్..

**మంథని డిసెంబర్ 12 (డిడి 9 వార్త);**

కమాన్‌పూర్ మండలంలోని రొంపికొండ గ్రామపంచాయతీ కొత్త ప్రజాప్రతినిధులతో కాంతికిరణంగా మారింది. రొంపికుంట గ్రామ సర్పంచ్‌గా గుమ్మడి శ్రీనివాస్, ఉప సర్పంచ్‌గా ముత్యం శ్యామ్‌సుందర్‌లు ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

ఈ సందర్భం గా నూతన సర్పంచ్-ఉప సర్పంచ్ జంటను కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ఎస్ అన్వర్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ఇచ్చిన తీర్పును నిలబెట్టేలా కృషి చేయాలని, శుభ్రత, వసతులు, రహదారులు, కాలువల నిర్మాణం వంటి ప్రాథమిక సేవలను ప్రాధాన్యంగా తీసుకోవాలని ఈ సందర్భంగా అన్వర్ సూచించారు.

సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలు నమ్మి ఇచ్చిన ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని, అన్ని వర్గాలను సమానంగా తీసుకుని గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఉప సర్పంచ్ ముత్యం శ్యామ్‌సుందర్ కూడా గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువజనాలు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన నేతలను అభినందించారు.

# అకారణంగా చేయి చేసుకున్న సిఐ పై చర్యలు తీసుకోవాలి

- మాజీ సర్పంచ్ పర్వతాలు యాదవ్



**మంథని, డిసెంబర్ 12 (డిడి 9 వార్త):**

తనపై అకారణంగా చేయి చేసుకున్న మంథని సిఐ రాజు పై చర్య తీసుకోవాలని లక్కేపూర్ మాజీ సర్పంచ్ పర్వతాలు యాదవ్ అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై కూర కోటేష్ తన అనుచరులతో దాడి చేశారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎలాంటి విచారణ చేయకుండా మంథని సిఐ రాజు కూర కోటేష్ చెప్పిన మాటలు విని మా గ్రామం తోట గోపయ్య పల్లెకు వచ్చి గ్రామస్తుల అందరి ముందు దుర్భాషలాడుతూ నాపై నా కుమారుడిపై గ్రామస్తులు చూస్తుండగానే చేయి చేసుకున్నాడనీ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో జరిగిన గొడవపై ఎలాంటి విచారణ జరపకుండా నిజా నిజాలు ఏమిటో తెలుసుకోకుండా రౌడీ షీటర్ అయిన కూర కోటేష్‌కు అనుకూలంగా వ్యవహరించారని పర్వతాలు యాదవ్ ఆరోపించారు. నా 20 సంవత్సరాల రాజకీయ జీవితంలో పలుమార్లు ఎంపీటీసీగా గ్రామ సర్పంచ్ గా ఎన్నికై లక్కేపూర్ గ్రామానికి ఎంతో సేవ చేశానని ఈరోజు వరకు చుట్టు పక్క గ్రామాల్లో నాకున్న మంచి పేరు నా రాజకీయ ఎదుగుదలను మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో ముందుకెళ్లుతున్న తరుణంలో అది చూసి ఓర్వలేక రౌడీ షీటర్ కూర కోటేష్ నన్ను అంతమొందించేందుకు రెక్కి నిర్వహించి నేను తోటగోపయ్యపల్లకి వెళుతుండగా మార్గం మధ్యలో కారు అడ్డంపెట్టి నన్ను అంతమొందించే ప్రయత్నం చేశాడని ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికైనా పోలీసులు విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తనకు న్యాయం జరగకుంటే మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తానన్నారు. ఈ సందర్భంగా లెక్కేపూర్ గ్రామస్తులు మాట్లాడుతూ పర్వతాలు యాదవ్ మా లక్కేపూర్ గ్రామానికి ప్రచారానికి రాలేదన్నారు. స్థానిక సంస్థల ఎలక్షన్ లో

ప్రచారం కోసం మా గ్రామానికి పర్వతాలు యాదవ్ రాలేదని లక్కేపూర్ గ్రామస్తులు గ్రామ పెద్దలు పర్వతాలు మద్దతుగా వచ్చి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని రాకేష్, మైనార్టీ నాయకుడు ఎండి సల్మాన్, దూడపాక రాజయ్య, మంథని మల్లయ్య, నాంపల్లి బాలయ్య, మిట్ట రాజయ్య, తొగరి రాజీర్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# రాజారం గ్రామంలో కత్తెర గుర్తుకు ప్రజా వెల్లువ...మందుల అరుణ దూకుడు ప్రచారం

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 12, డి డి 9 వార్త**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని రాజారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మందుల అరుణ కత్తెర గుర్తుతో ప్రచార వేగాన్ని మరింత పెంచి దూసుకుపోవడంతో గ్రామంలో ప్రజల నుండి అపారమైన స్పందన లభిస్తోంది ప్రజలు తప్పకుండా కత్తెర గుర్తుపై ఓటేసి విజయం అందిస్తామని హామీ ఇస్తున్న తరుణంలో మా కుటుంబం గతం నుంచే గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చిందని విద్యావంతులమైన మా కుటుంబం ప్రజలకు భరోసా కలిగించే కార్యక్రమాలు చేపట్టి విద్య వైద్య ఆరోగ్య పరంగా గ్రామానికి అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేస్తామని మందుల అరుణ తెలిపారు గ్రామాభివృద్ధికి కత్తెర గుర్తు తప్ప మరో మార్గం లేదని ప్రజలు పట్టం కడతారని ఆమె స్పష్టం చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు భారీ ఎత్తున హర్షధ్వానాలు చేస్తూ మద్దతు ప్రకటించగా మందుల అరుణ అధిక మెజారిటీతో గెలిచి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు గ్రామంలో సెంట్రల్ లైట్ సిస్టం ఏర్పాటు చేయడం కాలుష్యాన్ని తగ్గించే



చర్యలు చేపట్టడం కోతులను బృందాల ద్వారా పట్టించి అడవుల్లో విడిచే ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# ప్రజలు తీర్పునిచ్చారు.... మేము అభివృద్ధి చూపిస్తాము

- **ఓడేడు సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి**

**మంథని డిసెంబర్ 12 (డిడి 9 వార్త):**
ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ప్రభావం మరోసారి స్పష్టమైంది. గ్రామంలో టీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందుతూ సర్పంచ్ పదవిని సాధించారు.

ఎన్నికల ప్రచారంలోనే ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధి పట్ల స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను వివరించిన కవిత కిషన్ రెడ్డి, గ్రామస్తుల విశ్వాసాన్ని అందుకున్నారు. ముఖ్యంగా మహిళల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, డ్రైనేజ్ సమస్యల పరిష్కారం, పేద కుటుంబాలను సపోర్ట్ చేసే కార్యక్రమాలను ప్రధాన అజెండాగా ప్రకటించారు. ఫలితాలు వెలువడిన వెంటనే గ్రామంలో సంబురాలు నెలకొన్నాయి. మద్దతుదారులు పూలదండలు వేసి సర్పంచ్ కవిత కిషన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భం గా సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి మాట్లాడుతూ—

"నా గెలుపు వ్యక్తిగత విజయంకాదు... ఇది ఓడేడు గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకానికి ప్రతిఫలం. అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసుకుంటూ, అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకువెళ్తాను."



అని తెలిపారు. గ్రామంలో కొత్త నాయకత్వం ఏర్పడిన నేపథ్యంలో అభివృద్ధి పనులు మరింత ఊపందుకుంటాయన్న నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజల విజయం

**మంథని, డిసెంబర్ 12 (డిడి 9 వార్త):**
మంథని మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ గా గెలవడం పట్ల మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ప్రజల విజయమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని, ప్రజా ప్రభుత్వంలో ప్రజల విజయమని ఆయన తెలిపారు. తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల మంత్రి



శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించారని ఆయన తెలిపారు, కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం ఉంచి గెలిపించినందుకు ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ...అన్ని తానై...

- **15 గ్రామ పంచాయతీలో 11 స్థానాలు కైవసం**
- **జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం**



**మంథని డిసెంబర్, 12 (డిడి 9 వార్త);**
రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాలు, పాటు ఆశీస్సులతో ముత్తారం మండలంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అన్ని తానై మండలంలో 15 గ్రామ పంచాయతీలకు గాను 11 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకున్న ఘనత ఆ నాయకుడికే దక్కుతుంది. ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామ సర్పంచ్ నుంచి జడ్పిటిసి పదవులను అలంకరించి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎదిగి, కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడిగా వ్యవహరిస్తూ గురువారం సర్పంచ్ స్థానాలను గెలిపించుటకు హోర్నిశలు పనిచేసిన ఆ నేత చొప్పరి సదానందం శ్రమ మాటల్లో చెప్పలేనంత. మండలంలో కొందరు నాయకులు అధిష్టానం సూచించిన అభ్యర్థులకు మద్దతు ఇవ్వకుండా వెన్నుపోటు పొడిచిన మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు పై కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకంతో కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో అన్ని తానై మెజార్టీ స్థానాలను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాలతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ సహకారంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సహకారంతో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సదానందం గెలిపించుకున్నారు. మంత్రి శ్రీధర్ బాబు, శీను బాబు సహకారాలతో వారి సూచనల మేరకు అభ్యర్థులను బరిలో దింపి మండలంలో అధిక స్థానాలను గెలిపించుకున్నమని సదానందం తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు పై శీను బాబు పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ఓటు వేసిన ప్రజలకు శిరసు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సదానందం తెలిపారు




# ముక్కోటి ఏకాదశి గోడపత్రికలు ఆవిష్కరణ

- **ఈ నెల 29, 30 తేదీల్లో తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం**
- **భక్తులకు పూర్తి సమాచారం అందించాలి.**
- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశం**
- **రాష్ట్రమంతటా ప్రచారం చెయ్యాలి**

**భద్రాచలం, డిసెంబర్ 12 (డిడి9 వార్త)**
ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు పండుగ వివరాలను, ఏర్పాట్లను తెలియజేసేందుకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డా. జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈనెల 29, 30 తేదీల్లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు జరగనున్నాయి. శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్‌లో కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా వీరికి పూర్తి సమాచారం తెలియజేసేందుకు ఈ గోడపత్రికలను రూపొందించామన్నారు. ఈ పోస్టర్లను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతటా అంటించి విస్తృత ప్రచారం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే, భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలు మరియు ఇతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం (డిసెంబర్ 15) మధ్యాహ్నం 3:30 గంటలకు సబ్ కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజనల్ స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత డివిజన్ అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

# నూతన సర్పంచ్ లకు ఘన సన్మానం...

**మంథని డిసెంబర్ 12 (డిడి 9 వార్త);**
మంథని నియోజకవర్గం లోని పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లోని పలు గ్రామపంచాయతీల్లో విజయం సాధించిన సర్పంచ్‌లను ఆయన శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసం నమ్మకం ఉందని తేలిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పంచాయతీ ఎన్నికలు చెంప పెట్టులాంటివని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని ఆయన దీమా వ్యక్తం చేశారు.





# రెచ్చగొట్టే పోస్టు పెడితే కఠిన చర్యలు ఎస్సై వెంకటేష్



**కన్నాయిగూడెం, డిసెంబర్ 12 (డిడి9వార్త):**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, అభ్యంతరకర పోస్టులు పెడితే ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్ హెచ్చరించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఆయనగ్రామపంచాయతీ మూడో సాధారణ ఎన్నికలు 2025 సందర్భంగా మండలంలోని 11 గ్రామపంచాయతీల ప్రజలు, పార్టీల నేతలు, కార్యకర్తలు. యువత అందరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. 17వ తేదీన జరగబోయే ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై వెంకటేష్ ఆకాంక్షించారు.

# ముత్తారం గ్రామ ప్రజల తీర్పును శిరసావహిస్తా...

- **ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమే**
- **నిరంతరం మీ సేవలో ఉంటూ మంత్రి శ్రీధర్ బాబు, శీను బాబు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా**
- **ముత్తారంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నూనెటి కృష్ణ**



**ముత్తారం డిసెంబర్ 12 (డిడి 9 వార్త);**
ముత్తారం గ్రామ ప్రజల తీర్పును స్వీకరిస్తానని,
ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమేననీ
ఓటమి చెందిన నిరంతర మీ సేవలో ఉంటూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, యువ నాయకుడు శ్రీను బాబు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని
ముత్తారం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నూనెటి కృష్ణ మాట్లాడారు. గురువారం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో తనకు 823 ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపాడు. తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అభ్యర్థి సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించి మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తన గెలుపు కోసం ఎంతో కష్టపడి కృషి చేశారని, కొండి అనివార్య కారణాలవల్ల ఓటమిపాలైనప్పటికీ, ఓటమి చెందడానికి కారణాలను విశ్లేషించి జరిగిన తప్పులను సరిదిద్దుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని పోయి గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి మంత్రి శ్రీధర్ బాబు శ్రీను బాబు మండల నాయకుల సహకారంతో పని చేస్తానని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



# సుగుణ స్వామిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- **ఆశీర్వదించి గెలిపిస్తే.. అభివృద్ధి మీ వెంటే**
- **గుర్తు గుర్తుంచుకో..కత్తెర గుర్తుంచుకో..**
- **పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
వెంకటాపూర్ మండల కేంద్ర కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుగుణ స్వామి ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈ ప్రచారానికి రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్ ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సుగుణ స్వామి కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

**మంత్రి సీతక్క మాట్లాడుతూ:**
వెంకటాపూర్ మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సుగుణ స్వామి కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని తద్వారా మహిళలకు యువతకు పేదలకు అన్ని వర్గాల వారికి అభివృద్ధి పథకాలు అందేలా తగిన కృషి చేస్తామని, విద్యా వైద్య రంగంలో క్రీడలలో వెంకటాపూర్ మండల కేంద్రానికి అవసరమైన రీతిలో అన్ని రకాల అభివృద్ధి పథకాలను అందజేసి జిల్లాలోని మండల కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

**డి సి సి అధ్యక్షుడు పైడాకుల అశోక్:**
వెంకటాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సుగుణ స్వామి కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేసేందుకు ప్రజలు సానుకూలంగా ఆలోచించి సరైన నిర్ణయాన్ని తీసుకుని సుగుణ స్వామి ని గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ నేతలు,మండల నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

- **జెండర్ స్పెషలిస్ట్ సుచరిత**



**మంథని డిసెంబర్ 12 (డిడి 9 వార్త);**
మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం మండలం లోని అడవిశ్రీరాంపూర్ గ్రామం లోని ర్యాంపు ప్రోగ్రాం లో భాగంగా వివో మీటింగ్ మరియు కుట్టు శిక్షణా కేంద్రంలో ని స్వయం సహాయక సభ్యులకు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాల్య వివాహ నిరోధక చట్టం పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం వాటిని ప్రోత్సహించడం చట్టం ప్రకారం నేరమని స్పష్టం చేశారు. సమాజంలో బాల్యవివాహాలు నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు .బేటి బచావో బేటి పడావో యొక్క ప్రాముఖ్యతను ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.18 సంవత్సరాలు నిండక ముందు పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక, శారీరక, ఆర్థిక సామాజిక మరియు ఆరోగ్యపరంగా కలిగే నష్టాలను దుష్ప్రభావాలను మహిళలకు వివరంగా తెలియజేశారు. బాల్య వివాహాలకు అరికట్టడానికి ఉపయోగపడే హెల్ప్ లైన్ నెంబర్ 1098 మరియు మహిళల కోసం పనిచేసే 181 సఖి సెంటర్ సేవలు, లింగ వివక్షత గురించి మహిళలకి తెలియజేశారు. నశముక్త భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల మాట్లాడుతూ యువత మత్తుకి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని మత్తు ప్రభావ అంశంపై మరియు దానికి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ 14446 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం స్వరూప రాణి, ఎంఎస్ ప్రెసిడెంట్ శోభ, వివోలు ఓబిలు తదితరులు పాల్గొనడం జరిగింది

## అమృత్ మిత్రల సేవలను వార్డు

# అధికారులు సద్వినియోగం చేసుకోవాలి..

- **అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ**



**పెద్దపల్లి బ్యూరో**
**డిసెంబర్ 12 (డిడి 9 వార్త);**
రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం వార్డు అధికారులు , మెప్మా ఆర్ పి లు , అమృత్ మిత్రలతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ స్వశక్తి మహిళలకు ఉపాధి కల్పించి ఆర్థికంగా చేయూతనందించాలనే ఉద్దేశ్యంతో అమృత్ మిత్ర లుగా పని చేయడానికి అమృత్ ప్రాజెక్ట్ లో అవకాశం కల్పించి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ అంశం కింద రామగుండం నగర పాలక సంస్థ కు మంజూరైన రూ 1.08 కోట్లతో అమృత్ మిత్ర ల సహకారంతో వివిధ పనులు చేపట్టినట్లు వివరించారు. ఇందులో నాన్ టెక్నికల్ పనులతో పాటు టెక్నికల్ పనులు కూడా ఉన్నాయని అన్నారు . ఆయా సాంకేతిక అంశాలలో స్వశక్తి మహిళలకు నాక్ ద్వారా శిక్షణ కూడా ఇప్పించి వారి సేవలను ఉపయోగించుకునేందుకు నగర పాలక సంస్థ సిద్దంగా ఉందని అన్నారు. నల్లా బిల్లుల వసూలు , మొక్కలు నాటి సంరక్షించడం , నీటి శుద్దత పరీక్షించడం , ఉద్యానవనాలు , వాటర్ ట్యాంకుల ఆవరణ శుభ్రం చేయించడం , పట్టణ ప్రకృతి వనల నిర్వహణ, తోటమాలి , తదితర పనుల్లో అమృత్ మిత్రల సేవలను వార్డు అధికారులు ఉపయోగించుకోవాలని అన్నారు. పని చేసిన గంటల ఆధారంగా అమృత్ మిత్రలకు బిల్లు చెల్లించడం జరుగుతుందని అన్నారు. నల్లా పైపుల లీకేజీ మరమ్మత్తు పనుల్లో కూడా స్వశక్తి మహిళలకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సంధర్భంగా అమృత్ మిత్ర ప్రాజెక్ట్ గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎస్. ఇ. గురువీర , ఇ ఇ. పి వి . రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , డి ఇ షాభాజ్ , ఎ. ఇ. తేజస్విని , మెప్మా డి ఎం సి మౌనిక , సి ఓ లు ఊర్మిళ , శ్వేత , శమంత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ జి 3 ఏరియా లో 56 వ రక్షణ పక్షోత్సవాలు

**పెద్దపల్లి బ్యూరో 12 (డిడి 9 వార్త);**

ఆర్.జి.3 ఏరియా ఓ.సి.ఎం.1 గనిని శుక్రవారం సి.హెచ్. వెంకట రమణ జి.ఎం (ఆర్&డి) నేతృత్వంలోని రక్షణ కమిటీ బృందం గనిని తనిఖీ చేసింది. ఈ సందర్భంగా గని పై జరిగిన సమావేశానికి ఏరియా జనరల్ మేనేజర్ సుధాకర్ రావు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ ఓ.సి.ఎం.1 గని అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పిన గని అని,గత రెండు సంవత్సరాలుగా ఫైవ్ స్టార్ రేటింగ్ సాధిస్తూ ఉత్తమ అవార్డులు పొందుతుండడం కార్మికుల,అధికారుల సమన్వయాణికి ఉదహరన అని ప్రశంశించారు. రక్షణ




కమిటీ బృంద కన్వీనర్ వెంకటరమణ మాట్లాడుతూ ఓ.సి.ఎం.1 గనిని సింగరేణి లో ఉన్న అన్ని గంటలకు తల్లి లాంటిదని సింగరేణిలో అందరూ అనుకుంటారని,అదిరిగానే గని కార్మికులు,అధికారులు కఠినమైన అన్ని అడ్డంకులను అవలీలగా దాటుకుంటూ ఉత్తమ గనిగా తీర్చిద్దుకున్నారని,ఇదే సంస్కృతి ని కొనసాగిస్తూ రక్షణతో పని చేయాలని కోరారు.. అనంతరం గని కార్మికులు రమేష్,రాధాకృష్ణ, రాజు, జెగదీశ్,రామస్వామి,చంద్రపాల్ బృందం ప్రదర్శించిన రక్షణ నాటిక "మన రక్షణ మన బాధ్యత" ఆహుతులను అలరించగ రక్షణ కమిటీ కన్వీనర్ వెంకటరమణ కళాబృందాన్నీ అభినందించారు ఇంకా ఈ కార్యక్రమంలో గని ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్,మేనేజర్ పాపయ్య,రక్షణ అధికారి అజయ్ కుమార్ లతోపాటు అధికారుల,కార్మిక సంఘాల నాయకులు ఏం.అర్.సి.రెడ్డి,డి. తిరుపతిరావు,జి. తిరుపతి, కొల శ్రీనివాస్,సాయి స్వరూప్ అధికారులు,కార్మికులు పాల్గొన్నారు.

# బిక్షాటన లేని నగరంగా తీర్చిదిద్దలి

- **అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ**

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 12 (డిడి 9 వార్త)**

స్మైల్ ప్రాజెక్ట్ (సపోర్ట్ ఫర్ మార్జినలైజ్డ్ ఇండివిద్యువల్స్ ఫర్ లైవ్లిహుడ్ ఎంటర్ ప్రైజెస్ ) నిర్వాహక సంస్థ శ్రీ వినాయక విమెన్ (అర్బన్) త్రిఫ్ట్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటి రూపొందించిన పోస్టర్ ను శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయ & సాధికారత మంత్రిత్వ శాఖ




ద్వారా అమలవుతున్న ఈ ప్రాజెక్ట్ లో భాగంగా యాచక వృత్తిలో ఉన్న వారిని గుర్తించి పునరావాసం కల్పించడం జరుగుతుందని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ మెప్మా ఆద్వర్యంలో గోదావరి ఖని తిలక్ నగర్ డౌన్ లో స్మైల్ ప్రాజెక్ట్ పునారావాస కేంద్రం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కేంద్రంలో ఉచిత వసతి , మూడు పూటలా ఉచిత భోజనం , ఆసక్తి ఉన్న వారికి వివిధ అంశాలలో శిక్షణ ఇప్పించడంతో పాటు ఉపాధి కూడా కల్పించడం జరుగుతున్నదని అన్నారు. వికలాంగులు , అనాధలు, నిరాదరణకు గురైన వారు యాచక వృత్తిలో ఉన్నట్లు గమనిస్తే నేరుగా పునరావాస కేంద్రం లో చేర్పించడం , వీలు కాని పక్షంలో కేంద్ర నిర్వాహకుల ఫోన్ నెంబర్లు : 7013584588 , 8639717597 కు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక , కమ్యూనిటి ఆర్గనైజర్ ఊర్మిళ , రామగుండం పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు , స్మైల్ పునరావాస కేంద్ర నిర్వాహకురాలు నూనె లతా మోహన్ , నిర్వాహకులు శరత్ మోహన్ , మమత తదితరులు పాల్గొన్నారు.

# జిడికే 2&2ఏ ఇంక్లైన్ లో ఘనంగా 56 వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 12 (డిడి 9 వార్త);**

అర్జీ 1 ఏరియా జీడికే 2&2ఏ ఇంక్లైన్ లో సింగరేణి స్థాయి 56 వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఈ రక్షణ పక్షోత్సవాలకు ముఖ్య అతిథులుగా తనిఖీ కన్వీనర్ శ్రీనాద్ ఏజియం (సి.యం.సి) కార్పోరేట్, ముఖ్య అతిథిగా హాజరై రక్షణ పట్ల ఉద్యోగులకు రక్షణ సూత్రాలు మరియు జాగ్రత్తలు తెలియజేయడం మరియు పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ పక్షోత్సవాల సంవత్సరంలో ఒక సారి కాకుండా ప్రతి ఒక్కరు రక్షణ గురించి ఆలోచన చేసి ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. రక్షణపై అవగాహనతో పనులు చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. రక్షణలో అత్యుత్తుమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ముఖ్య




అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయటం జరిగింది. తదనంతరం రక్షణ కమిటీ సభ్యులు జిడికే 2&2ఏ ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ లో పని ప్రదేశాలను తనిఖీ చేసారు. రక్షణకు సంబందించి ఏ విధమైన జాగ్రత్త చర్యలను రక్షణపై ఉద్యోగులకు ఎటువంటి అవగాహన కలిగి ఉన్నారు అనే విషయం కార్మికులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జి ఎమ్ డి. లలిత్ కుమారు, జియం సేఫ్టీ ఎస్. మధుసూదన్, CMOAI ప్రతినిధి పొనగోటి శ్రీనివాస్ , మడ్డి ఎల్లయ్య, AITUC డిప్యూటీ జనరల్ సెక్రటరీ, ఏరియా సేఫ్టీ అధికారి సాయి ప్రసాద్, ఏజంట్ డి.రమేష్ , గని మేనేజర్ యస్. కే అల్లాఉద్దీన్, స్టాటుటరి మేనేజర్ డి. రమేష్, తనిఖీ కమిటి సభ్యులు, శ్రీ ఎస్. లక్ష్మణ్, వి. రాధ కృష్ణ, ఎం డి. అప్సర్ పాషా,ఎం.కిరణ్ కుమార్,కె అమర్ నాథ్, జె . శ్రీనివాస రావు, పి. ఆదినారాయణ, టీ. రాజన్న, ఏ రాజు, సేఫ్టీ ఆఫీసర్. మీ.జాన్సన్ గారు, వెల్ఫేర్ ఆఫీసు డి.గణేష్, పిట్ ఇంజనీర్ కల మల్లేష్, డి. వెంకటేశ్వర్లు, ఎం డి సల్మాన్ ఖాన్ , జి. కుమారస్వామి, పి. వెంకట్రావు జూ.సర్వే ఆఫీసర్ మరి ఇతర ఆఫీసర్లు, ఫిట్ సెక్రటరి పొన్నాల వెంకటయ్య, కారం పొడి వెంకన్న, వర్క్మెన్ ఇన్స్పెక్టర్ లు మరియు యునియన్ నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.




# ఎన్టిపిసి రామగుండం & తెలంగాణలో ఓపెన్ హౌస్ ఫోరం

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 12 (డిడి 9 వార్త);**

ఎన్టిపిసి రామగుండం & తెలంగాణలో ఈ nela11న HOP ఓపెన్ హౌస్ ఫోరం నిర్వహించబడింది. వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం & తెలంగాణ) చందన్ కుమార్ అధ్యక్షత వహించారు. జీఎంలు, HOHR, సీనియర్ అధికారులు, ఉద్యోగులు, యూనియన్ మరియు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని సమావేశాన్ని మరింత సమగ్రంగా తీర్చిదిద్దారు. ఫోరం పూర్తిగా ఇంటరాక్టివ్‌గా సాగి, ఉద్యోగులు పని వాతావరణం, సంస్థ పనితీరును మెరుగుపరచేందుకు తమ సూచనలు, ఆలోచనలు స్వేచ్ఛగా పంచుకున్నారు. కార్యనిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా విలువైన అభిప్రాయాలు వెల్లువెత్తాయి. ఉద్యోగుల నుండి వచ్చిన నిర్మాణాత్మక సూచనలను అభినందించిన ED (R&T) చందన్ కుమార్, సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల భాగస్వామ్యం, వారి అభిప్రాయాలకు ఉన్న ప్రాధాన్యాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. పారదర్శకతతో కూడిన ఇలాంటి వేదికలు సంస్థను మరింత బలోపేతం చేస్తాయని ఆయన వ్యాఖ్యానించారు.



# ఆశీర్వదించండి.. నిరంతరం సేవచేస్తా

- **-సర్పంచ్ అభ్యర్థి వాసంపెల్లి నందిని**

**కన్నాయిగూడెం, డిసెంబర్ 12 (డి-డి9వార్త) :**

తనను ఆదరించి గుర్రెవుల గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీజేబీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వాసంపెల్లి నందిని (రమేష్) ప్రజలను కోరుతున్నారు. శుక్రవారం గ్రామంలో ఇంటింటా తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించా లని ప్రజలను కలిసి ప్రచారం జోరుగా చేశారు. ప్రజలు కూడా నందినికి మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా సర్పంచ్ అభ్యర్థిమాట్లాడుతూ...తనను గెలిపిస్తే ,గ్రామంలో సైడ్ కాలువలు, నూతన సిసి రోడ్ల నిర్మాణం, ప్రతి ఇంటికి వైఫై సేవలు, వీది దీపాలు, ఊరు చివరి నుండి గోదావరి వరకు రోడ్డు, శాకాంచ నుండి గోదావరి వరకు మెటల్ రోడ్డు,నిరుద్యోగ యువతి, యువతకు ప్రవేట్ కంపీణిలో జాబ్, గ్రామాన్ని సస్యశ్యామలంగా దిద్దుతామని అన్నారు. రానున్న ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి బ్యాట్ గుర్తుకు వాసంపెల్లి నందినికి ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజలు కూడా ఆమెకు మద్దతుగా ఉంటామని చెప్పడంతో గెలుపుపై ధీమాతో ఉన్నారు. గ్రామంలో ఏ సమస్య అయినా తన సమస్యగా భావించి వెంటనే సమస్యలు పరిష్కరిస్తారని ప్రజలకు తెలిపారు.



## ఆర్జీ.1 సి.యస్.పి .1లో ఘనంగా 56 వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 12 (డిడి 9 వార్త);**

అర్జీ 1 ఏరియా జిడికే సి.యస్.పి.1 నందు సింగరేణి స్థాయి 56 వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఈ రక్షణ పక్షోత్సవాలకు ముఖ్య అతిథులుగా కే.రాంమోహన్ ఆర్జీ.1 ఏరియా ఇంజనీర్ అధ్యక్షతన తనిఖీ కన్వీనర్ జి. కృష్ణ మూర్తి, ఎజియం (ఇ&యం) బెల్లంపల్లి, ఆర్జీ.1 యస్ ఓ టు జియం శ్రీ చంద్ర శేఖర్, ముఖ్య అతిథిగా హాజరై రక్షణ జెండాను ఆవిష్కరించారు అనంతరం గని ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించి రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగింది.

ఈ సందర్భంగా రక్షణ పక్షోత్సవాల సంవత్సరంలో బొగ్గు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారునికి బొగ్గు సరఫరా చేయాలి, బంకర్ మీదా ఎత్తైన ప్రదేశాలలో పని చేసే టపుడు రక్షణ పరికరాలు వాడవలెను. బెల్ట్ సెక్షన్ లో పని చేసేటపుడు నడుస్తున్నపుదు కాకుండా ఆగినపుడు మాత్రమె పనులు చేయాలి వాటికి తగిన జాగ్రత్తలు తెసుకోవాలి, ప్రతి రోజు గ్రౌండ్ స్టాక్ బొగ్గు ఉన్నది లేనిది పరిశీలన చేయాలి, దుమ్ము దూళి లేవకుండా వాటర్ ట్యాంకర్ తో నీటిని వెదజల్లాలి, దస్ట్ మాస్క్ ధరించాలి, వెహికల్స్ నడిచే టపుడు రాత్రి పూటా మేర్కురి జాకెట్ ధరించవలెను. బొగ్గు లోడ్ చేసేటపుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి రోజు నిర్దేశించిన రేక్స్ వినియోగదారులకు సరఫరా చేయాలి. ప్రతి ఒక్కరు రక్షణ ఒక సారి కాకుండా ప్రతి ఒక్కరు రక్షణ గురించి ఆలోచన చేసి ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. రక్షణపై అవగాహనతో పనులు చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. రక్షణలో అత్యుత్తుమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో రక్షణ కమిటి సభ్యులు గాబ్రియోల్ డిజియం ఇంజనీరింగ్, మేనేజర్ సుదీర్ జక్కుల్ వార్, గంగాధర శివ ప్రసాద్, హనుమాన్ గౌడ్, సంతోష్ కుమార్, సంపత్, శ్రీనివాస్, వేణుగోపాల్, బండి మల్లేష్ పిట్ సెక్రటరి, డాక్టర్ కారం పద్మ మరియు యునియన్ నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ కు ఘన సన్మానం

**మంగపేట డిసెంబర్ 12డీడీ 9వార్త**

ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీకి నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన కాకులమర్రి శ్రీలత లక్ష్మణు బాబు ని శాలువా కప్పి ఘనంగా సన్మానించిన మంగపేట మండల పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్ , ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ, కొమరం ధనలక్ష్మి, కొత్త మల్లూరు గ్రామ అధ్యక్షులు మునిగేల సాంబులు, అలాగే మండల నాయకులు ప్రవీణ్, రమేష్, సంతోష్, నితిన్, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు.

# మార్పు కోసం...

గత వరుసగా సర్పంచ్ గా పాలనలో గ్రామ అభివృద్ధిలో నిశ్చలత కనిపించిన నేపథ్యంలో, మార్పు కోసమే బీఆర్ఎస్ తరపున కొమరం సత్యనారాయణ అభ్యర్థి ప్రచారాన్ని సాగించిన అనంతరంలో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిపై 139 ఓట్ల అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించారు. గతంలోని 20 సంవత్సరాల పరిపాలన కాలంలో తాగునీరు, రహదారులు, విద్యావసతులు వంటి ప్రథమ అవసరాలపై సంభ్రమం లేకపోవడం ప్రజల్లో నిరాశగా ఉందని . సత్యనారాయణ ఇంటింటికీ పర్యటన చేసి ప్రజల సమస్యలు సమగ్రంగా వినడంతో, పారదర్శక పాలన, త్వరిత అభివృద్ధి పనుల హామీ ఆయనను మద్దతు పొందించేలా చేసింది. పోలింగ్ రోజు భారీ ఓటు హాజరు నమోదు కావడంతో , యువత, మహిళలు స్పష్టంగా మార్పు కోరారు. ఫలితాలు వెల్లడించిన వెంటనే ఆయన అనుచరులు సంబరాలు చేశారు. కొత్త సర్పంచ్ తన మొదటి పనిగా పాత సమస్యలపై తక్షణ పరిష్కార చర్యలు చేపడతానని, అన్ని వర్గాల ప్రజలకు సమాన వాగ్దానం అందిస్తానని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని ఆశతో గ్రామస్తులు..

- **సమత్ భట్టుపల్లి పంచాయతీ: బీఆర్ఎస్ అభ్యర్థి కొమరం సత్యనారాయణ 139 ఓట్ల మెజారిటీతో ఘన విజయం....**
- **గత పరిపాలనలో అంతంత మాత్రమే అభివృద్ధి..**
- **గతము కంటే అభివృద్ధి దిశగా మార్పు తీసుకొస్తా సర్పంచ్ కొమరం సత్యనారాయణ..**
- **ఆనంద్ ఉత్సవాలలో మహిళలు యువత కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు...**

**పినపాక,కరకగూడెం డిసెంబర్ 12 (డి డి 9 వార్త) ఆర్సి:**

కరకగూడెం మండల పరిధిలోని సమత్ భట్టుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి నిర్వహించిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొమరం సత్యనారాయణ స్పష్టమైన ఆధిక్యంతో గెలుపు సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో ఆయన 139 ఓట్ల మెజారిటీతో విజయం దక్కించుకోవడం గ్రామ రాజకీయ వాతావరణాన్ని మార్చేసింది. విలేకరుల సమావేశంలో కొమరం సత్యనారాయణ మాట్లాడుతూ... గెలుపు



గ్రామ ప్రజలు నా వెన్నంటే ఉండి విస్తృతంగా పర్యటించి

ఎన్నికల ప్రచారం ప్రారంభం నుండి సత్యనారాయణ ప్రజలతో నేరుగా కలుస్తూ వారి సమస్యలు తెలుసుకు తెలుసుకుందాం అన్నారు . గ్రామంలో తాగునీరు, రహదారులు, లైటింగ్, కాలువలు, ఆరోగ్య - శానిటేషన్ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. వ్యవసాయాధారిత గ్రామం కావడంతో రైతులకు ప్రభుత్వం అందించే పథకాల ను సక్రమంగా ప్రజలకు అందించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఆయన నడవడిక, మాట తీరు, వాగ్దానాలు ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించాయి.

పోలింగ్ రోజున గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకోవడానికి తరలి రావడం విశేషం. పురుషులు, మహిళలు, యువత సమానంగా పాల్గొని ప్రజాస్వామ్యానికి మంచి ఉదాహరణ చూపించారు. కౌంటింగ్ ప్రారంభమైన తర్వాత క్రమంగా సత్యనారాయణ ఆధిక్యం పెరుగుతుండడంతో ఆయన గెలుపు దాదాపు ఖరారైందని. చివరికి 139 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించడంతో ఆయన అనుచరులు గ్రామంలో విశేషంగా సంబరాలు నిర్వహించారు. పటాకులు పేల్చి, శోభాయాత్రగా తీసుకెళ్లి, పూలమాలలు వేసి ఘనంగా అభినందనలు తెలిపారు.

**విజయం తర్వాత అనంతరం మాట్లాడిన సత్యనారాయణ...**

గ్రామ అభివృద్ధిని అగ్రగామిగా తీసుకుంటానని, ప్రతి ఇంటికి చేరువగా ఉండే సర్పంచ్‌గా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని, గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడం తన మొదటి కర్తవ్యమని ఆయన తెలిపారు. .. నన్ను గెలిపించినందుకు ప్రజలకు యువతకు , మహిళలకు, గ్రామ పెద్దలకు కార్యకర్తలకు నాయకులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను...

## అంతర్గం మండలం లోనీ గ్రామాల్లో ప్రజలు, గ్రామ పెద్దలు, అభ్యర్థులతో డీసీపీ పెద్దపల్లి సమావేశం

- **ఎన్నికల శాంతి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 12 (డిడి 9 వార్త);**

గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్గాం మండలంలో పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ తో కలిసి ముర్మూర్, ఎల్లంపల్లి, గోలివాడ గ్రామాలను సందర్శించి ప్రజలు, గ్రామ పెద్దలు, అభ్యర్థులతో డీసీపీ పెద్దపల్లి సమావేశం నిర్వహించడం జరిగింది.



ఈ సందర్భంగా ప్రజలు గ్రామ పెద్దలు, పోటీ అభ్యర్థులు ఎన్నికల సమయంలో పాటించాల్సిన చేయవలసిన పనులు & చేయకూడని పనుల గురించి వివరించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా మర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా చట్టం అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకుగాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా స్పష్టమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అంతర్గాం ఏస్సై వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వేటుపడనుందా?

- పెద్దసార్ పై మంత్రిసీరియస్
- మేడారం పనుల్లో వేగం పెంచాలని ఆజ్ఞ
- పనుల నత్తనడకపై
- అసంతృప్తి వ్యక్తంచేసిన పొంగులేటి
- జంపన్నవాగులో ఇసుకపనుల పై ఆగ్రహం
- మేడారం లో మంత్రుల సుడిగాలిలా పర్యటన



**ఏటూరునాగకరం క్రైం డిశంబర్ 13 డిడి9 వార్త**

మహజాతర సమీపిస్తున్నా పనులు మాత్రం నత్త నడకన సాగడం పై వరంగల్ ఉమ్మడి జిల్లాల ఇంచార్జి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు శుక్రవారం మేడారం సందర్శన లో భాగంగా గద్దెలపనులను ఒకొక్కటిగా పరశీలించారు, పనుల్లో వేగంలేదని ఎన్నిసార్లు హెచ్చరించిన అధికారుల తీరు మారక పోవడం పై మంత్రి అసంతృప్తి ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది కూలీలు సరిపడకపోతె అధికంగా తెప్పించామని రెండురోజుల కిందట జీల్లాకలెక్టర్ ఆదేశించారు కథా? ఏమైందని ప్రశ్నించారు ఆలస్యం ఎందుకుచేస్తున్నట్లు మతలబు ఏమిటో తెలియడం లేదన్నారు ప్రహరీగోడ పనులు అసంపూర్తిగ ఉండటం ఆశ్చర్యం వేస్తుందన్నారు

**జంపన్నవాగు వద్ద ఆర్&బి అధికారి పై ఆగ్రహం**

జంపన్నవాగును మంత్రులు పొంగులేటి ,సీతక్క సందర్శించారు, అసలు ఇసుకను వేరె స్థలం నుంచి టిప్పర్ల లొ తీసుకొచ్చి ఎందుకు పోస్తున్నారు?అని ఆర్&బి ఉన్నతాదికారిని పొంగులేటి ప్రశ్నించినట్లు తెలిసింది.భక్తులు స్నానాలకు వాగులోకి దిగినప్పుడు లోతుబాగా ఉంటుంది గాయపడె అవకాశాలు ఉన్నాయన్నారు, ఎందుకని జరిగిందని అడికితె గతంలొ పనులకోసమని ఇసుకను తోడాలన్నారు అందువలన గుంతలు పడ్డాయి. ఇప్పుడేమొ ఇసుకను నింపుతున్నట్లు జవాబిచ్చారు మంత్రికి కోపంవచ్చి నీకేమైన తలకాయ పనుచేస్తుందా అప్పుడేమొ అమ్మడం, ఇప్పుడెమొ తెచ్చుకోవడం అదనపు శ్రమకావడం లేదా అన్నారు అంతేకాదు నీకు పనిచేయడం చేతకాక పోతే నౌకరి చేయకు ఇతని మోము ఇవ్వమని మండిపడ్డారు ఎందుకయ్య చేతకాని వాల్లు మాబుర్రలను తింటారు అని కన్నెర్ర చేసారు



ఇతనిపై వేటు పడినట్లుందని ,చర్చానీయాంశంగా మారింది మంత్రి సీతక్క కూడ అసహనం వ్యక్తం చేశారు.

**పొంగులేటి మేడారం వచ్చినప్ప డల్లా ఓ అలజడే**

మేడారానికి ఉమ్మడి జిల్లాల వరంగల్ ఇంచార్జిగా ఉన్న పొంగులేటి వచ్చినప్పుడల్లా ఏదోక అధికారులపై పనుల విషయంలొ విరుచుక పడటం జరుగుతుంది, కలకలం రేపుతుంది ఓ అలజడిగా మారుతుంది, అదేమిటొ కాని ఎంతచెప్పినా పనులు అంతెవిధంగా ఉంటున్నాయి, అధికారులుకు జాతరపనులు మొదటినుంచి నెమ్మదిగా చేయడం ఆలస్యంగా మారెతుంది, అదేవంతుగా ఈసారిజాతరలొ చేపట్టిన శాశ్వతపనుల్లొ అలవాటుగా మారింది, ఇంతకి ఆర్ &బి ఉన్నతాదుకారిపై సస్పెన్స్ వేటుపడనుందా? అనేది శనివారం ఏం జరుగనుందో చూడవల్సిందె అని ఎదురుచూస్తున్నారు.



# మేడారం సర్పంచి అభ్యర్థి మేడారం వీరు పాలు( బ్రహ్మీ) గెలుపు కోసం ప్రచారంలో పాల్గొన్న మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్

**పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 12, (డిడి 9 వార్త):**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం గ్రామంలోని మేడారం గ్రామ సర్పంచి అభ్యర్థిగా మేడారం వీర్ పాల్ (బ్రహ్మీ) నీ సర్పంచిగా గెలిపించాలని శాసనసభ్యులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మీ గ్రామంలో గ్రామానికి ఏ సమస్య వచ్చినా మీకు అందుబాటులో ఉండేవాడు మీ తమ్ముడు, నా తమ్ముడు మేడారం వీర్ పాల్ (బ్రహ్మీ) ని మేడారం గ్రామ సర్పంచిగా గెలిపిస్తే మీ గ్రామానికి ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకువచ్చి కార్మికుల, కర్షకుల, విద్య, వైద్య, వృద్ధులు, వికలాంగుల, మహిళా సంఘాలు, కుల సంఘాల వాడలలో ఎలాంటి సమస్య ఉన్న నా తమ్ముడు వీర్పాల్ మీకోసం రాత్రి పగలు మీ సమస్యలను తెలుసుకుంటూ ముందుంటాడు, మీ సమస్యలను తమ్ముడు వీర్ పాల్ తెలిపినట్లైతే అది శాసనసభ్యులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు తెలిపినట్టేనని, నేను మీకు ప్రచారంలో భాగంగా గ్రామానికి ఇచ్చినటువంటి హామీలన్నీ కూడా తమ్ముడు వీర్ పాల్ నా దృష్టికి తీసుకువచ్చి నేను మీ ప్రజల ముందు ఇచ్చినటువంటి హామీలన్నీ మీ గ్రామంలో పరిష్కారం చేస్తాడని, కావున తప్పకుండా మేడారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేడారం వీర్ పాల్ (బ్రహ్మీ) తమ్ముడిని భారీ మెజార్టీతో గ్రామ ప్రజలు ఆశీర్వదించి అభిమానించి ఓటు వేసి గెలిపించాలని శాసనసభ్యులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి మేడారం వీరు పాల్ (బ్రహ్మీ), కుల సంఘ నాయకులు, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాకులమర్రి శ్రీలతను సన్మానించిన వాజేడు బి ఆర్ ఎస్ నాయకులు

**వాజేడు, డిసెంబర్12 (డీడీ9 వార్త)**

ఏటూరునాగారం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా భారీ మెజారిటీతో గెలుపొందిన కాకులమర్రి శ్రీలతను ఆమె భర్త కాకులమర్రి లక్ష్మణ్ బాబును వాజేడు బీఆర్ఎస్ నాయకులు శాలువ కప్పి సన్మానించారు,

ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదేబోయిన బుచయ్య, వాజేడు బీఆర్ఎస్ అధ్యక్షులు పెనుమళ్ల కృష్ణారెడ్డి,మండల నాయకులు బత్తుల శ్రీనివాసరావు, ముడిగ తీరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు తప్పనిసరి

- కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి డిసెంబరు 12 ( డిడి 9 వార్త )**

జిల్లాలో అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతులు లేకుండా ఎలాంటి ప్రైవేటు ఆసుపత్రులు క్లినిక్ లు నిర్వహించరాదని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులను ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలని తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆస్పత్రుల వద్ద తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆసూపత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు రాసే చీటీలో కాంపో జిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యేలా పెద్ద అక్షరాల (క్యాపిటల్ లెటర్స్) తో రాయాలన్నారు. వైద్య సేవల రుసుము తెలిసేలా చార్జీల పట్టిక ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్, డీఎంహెచ్ఓ మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కిరణ్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్య సేవలు అందరికి అందాలి

- అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల

**భూపాలపల్లి డిసెంబర్ 12 ( డిడి 9 వార్త )**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని మునిసిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్లో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే ని శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల మాట్లాడుతూ పౌరులకి ఉచిత ఆరోగ్య సేవలు అందించడానికి అనేక పథకాలు ఉన్నాయని వాటిని సరిగా అమలుపరిస్తే బాగుంటుందని ఆమె అన్నారు. ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన ఆరోగ్య పథకాలు గ్రామీణ స్థాయిలో ప్రజలకు చేరువైనప్పుడు ఆరోగ్య భారతం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్ మధుసూదన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసచారి , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కంప అక్షయ ,న్యాయవాదులు కనపర్తి కవిత, మధురాక్షి, ఆర్. ఎం. ఓ. రాజేశం, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు డాక్టర్లు పాల్గొన్నారు.





# ముమ్మరంగా బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రచారం

- బ్యాట్ గుర్తుకి ఓటు వేసి గెలిపించండి.
- వీరభద్రారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి సోలం ఓంపతి.

**డిసెంబర్ 12 డిడి9 వార్త వెంకటాపురం.**

తనకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని బి.ఆర్.ఎస్ సర్పంచ్ అభ్యర్థి సోలం ఓంపతి వెంకటాపురం మండలం వీరభద్రారం గ్రామంలో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుకి ఓటేయండి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలుపుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కెసిఆర్ రైతు బీమా, రైతుబంధు, పింఛన్లు, కళ్యాణ లక్ష్మి వంటి అనేక పథకాలతో పల్లెలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం అమలు కాని హామీలతో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. గ్రామంలో నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందు ఉంటానని, నిరుపేద ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని ఆయన అన్నారు. శుక్రవారం ప్రచార కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ములుగు జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి నాగేందర్, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మ మాజీ చైర్మన్ పై దాడిని ఖండించిన కోగిల మహేష్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక అధికార పార్టీ నాయకులు ఈరోజు టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని ఓడిపోయామని అక్కస్సుతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించిన రమణయ్య పై భౌతికంగా దాడి చేయడం ప్రియమైన చర్య అని దుర్మార్గమని కోగిల మహేష్ తెలిపారు. ఎన్నికల్లో ప్రజాస్వామ్యంగా గెలవలేక అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ.. ప్రజలను గురి చేసిన తాడువాయి గ్రామ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడాన్ని జీర్ణించుకునే స్థితి లేక వారిని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక ఇలా దాడులకు తెగబడడం కాంగ్రెస్ పార్టీ గూండా రాజకీయాలకు నిదర్శనమైన తెలిపారు. దళితుడైన రమణయ్య పై దాడి చేసిన వారి వెనుక ఎవరున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారని త్వరలోనే వారందరికీ బుద్ధి చెప్తారని దళిత సమాజం రమణయ్య కి పూర్తిగా మద్దతుగా ఉంటుందని రాబోయే రోజుల్లో అధికార పార్టీ మరో కార్యకర్తపై చేయి వేస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం చూస్తూ ఊరుకోదని కోకిల మహేష్ తెలిపారు. తక్షణమే రమణయ్య పై దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టి వారిని అరెస్టు చేసి జైలుకు పంపాలని లేకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో తాడువాయి ముట్టడికి పిలుపునిస్తామని కోగిల మహేష్ తెలిపారు.



# ట్రాఫిక్ జాం సమయంలో ప్రత్యామ్నాయం పరిశీలించిన జిల్లా ఎస్ పి

- మహావీర్ పార్కింగ్ నుండి వెంగలాపూర్ వయ గోనెపల్లి
- గోనెపల్లి నుండి కొండపర్తి
- కాల్వపల్లి నుండి కన్నెపల్లి మార్గాలను పరిశీలన.

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మేడారం జాతర సమయంలో భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసే నేపథ్యంలో, ఎలాంటి ట్రాఫిక్ జామ్ జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఇవాళ మేడారం మహావీర్ పార్కింగ్ నుండి గోనేపల్లి,- వేంగలాపూర్ మార్గం, అలాగే గోనేపల్లి - కొండపర్తి మార్గం వరకు ట్రాఫిక్‌కు ప్రత్యామ్నాయ మార్గాలుగా ఉపయోగించే వీలును పరిశీలించారు.

మహావీర్ పార్కింగ్ నుండి గోనేపల్లి - వెంగలాపూర్ రూట్ పై రహదారి వెడల్పు, మలుపులు, సేఫ్ జోన్‌లు, ట్రాఫిక్ డైవర్షన్‌కు అనుకూల ప్రాంతాలను పరిశీలించారు.

అనుకూల పరిస్థితుల్లో గోనేపల్లి - కొండపర్తి రూట్ ను కూడా ఉపయోగించే అవకాశాన్ని పరిశీలించారు. రోడ్డులో ఉన్న చిన్న చిన్న అడ్డంకులు, చీకటి ప్రాంతాలు, ఎత్తు వంపులను వెంటనే తొలగించేందుకు సూచనలు చేశారు. మెదారం జాతర సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరిన్ని ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. భక్తుల రద్దీ అధికమయ్యే సమయాల్లో ఈ ప్రత్యామ్నాయ రూట్లను ఉపయోగించి ట్రాఫిక్‌ను సజావుగా నడపాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

మార్గమధ్యంలో సైన్ బోర్డ్స్, రేడియం స్టికర్స్, సిగ్నలింగ్ టీమ్స్, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పి ములుగు రవీందర్, సిఐ పస్రా దయాకర్, ఎస్ ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



# 6 నెలలుగా ప్రధాన రహదారి పై వెలగని కొన్ని వీధి దీపాలు

- ముక్కోటి ఏకాదశి ముంగిటైనా వీధి లైట్లు మరమ్మతు చేయండి
- పట్టించుకోని పంచాయతీ అధికారులు
- చీకట్లో రోడ్లు దాటేందుకు పాదచారులకు ఇబ్బందులు

**భద్రాచలం, డిసెంబర్ 12 (డీడీ 9 వార్త):**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో ప్రధాన రహదారిపై ఉన్న వీధి దీపాలు గత ఆరు నెలలుగా వెలగక పోవడం వలన స్థానిక ప్రజలు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు నిరంతరం పర్యవేక్షించాల్సిన వీధి లైట్ల విషయంలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రధానంగా భద్రాచలం పట్టణంలోని వాణి పెట్రోల్ బంక్ సమీపంలో, బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద దుర్గమ్మ ఆలయానికి ఎదురుగా, అలాగే ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ సెంటర్ జంక్షన్ లోని నాలుగు ప్రధాన రహదారులకు వెలుగునిచ్చే సెంట్రల్ లైటింగ్ వ్యవస్థలోని కొన్ని లైట్స్ సైతం పని చేయడం లేదు. ఇదే పరిస్థితి కూనవరం రోడ్డు, చర్ల రోడ్డు వైపు ఉన్న ప్రధాన రహదారులపైనా నెలకొంది.

ప్రధాన రహదారిపై చీకటిగా ఉండడంతో, రోడ్డు దాటే సమయంలో పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ద్విచక్ర వాహనదారులకు చీకట్లో రోడ్డు దాటే ప్రజలు కనపడక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ముక్కోటి ఏకాదశి ముంగిట...**

ఈ నెల 29, 30 తేదీలలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు దేశం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొనినైనా, ఆలస్యమైనా ఇప్పుడైనా అధికారులు స్పందించి, వెంటనే మరమ్మతులు చేపట్టి వెలగని వీధి లైట్లను పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు, భక్తులు పంచాయతీ అధికారులను కోరుతున్నారు.



# ముగిసిన ఎన్నికల ప్రక్రియ

**చర్ల, డిసెంబర్ 12 (డిడి 9 వార్త )**

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్పంచ్ అభ్యర్థులు నువ్వా నేనే అనే విధంగా హోరాహోరీగా, పోటాపోటీగా ప్రచారం నిర్వహించి వారి ఎజెండాను, వారు చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం ముగించుకొని ఎన్నికల ప్రక్రియలో అడుగుపెట్టారు. గురువారం ఓట్ల ప్రక్రియ ముగిసిన అనంతరం అదే రోజు మధ్యాహ్నం నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించారు. మరుసటి రోజు శుక్రవారం తెల్లవారుజాము వరకు వార్డు మెంబర్ ఓట్ల లెక్కింపు పిమ్మట సర్పంచ్ ఓట్ల లెక్కింపు కొనసాగింది. అనంతరం ఎన్నికల అధికారి ఎన్నికల ఫలితాలను వెల్లడించారు.




**చర్ల మండలం లో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన వారి వివరాలు...**

1.పులిగుండాల గ్రామ సర్పంచ్ మిడియం లక్ష్మీ, కాంగ్రెస్
2.పెద్దిపల్లి గ్రామ సర్పంచ్ కణితి రామకృష్ణ, కాంగ్రెస్
3.కుర్నపల్లి గ్రామ సర్పంచ్ శ్యామల తిరుపతి రావు, సిపీఐ
4.గొంపల్లి గ్రామ సర్పంచ్ చారుశీల అశోక్, కాంగ్రెస్
5.పూసుగుప్ప గ్రామ సర్పంచ్ కాక సావిత్రి, స్వతంత్ర అభ్యర్థి
6.కేశవాపురం గ్రామ సర్పంచ్ కాపుల శారద
7.ఉప్పరిగూడెం గ్రామ సర్పంచ్ సోయం నాగలక్ష్మి, బీఆర్ఎస్
8.తిప్పాపురం గ్రామ సర్పంచ్ నూప సునీత, సిపీఐ
9.కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ఉప్పట్ల నాగలక్ష్మి, బీఆర్ఎస్
10.కుదునూరు గ్రామ సర్పంచ్ కుంజా కమల, బీఆర్ఎస్
11.పెదముసిలేరు గ్రామ సర్పంచ్ బెండబోయిన సుహాసిని, బీఆర్ఎస్
12.సి కత్తిగూడెం గ్రామ సర్పంచ్ ఇర్ప ఉమ, కాంగ్రెస్
13,.లింగాపురం గ్రామ సర్పంచ్ గుగులోత్ మంగ, కాంగ్రెస్
14.మొగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ కుప్పా సత్యవతి, కాంగ్రెస్
15.బోదనెల్లి గ్రామ సర్పంచ్ వంజ సింగయ్య
16.లక్ష్మీకాలనీ సర్పంచ్ పూనెం జోగమహాలక్ష్మి, కాంగ్రెస్
17.గొమ్ముగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ కణితి రమాదేవి, కాంగ్రెస్
18.తేగడ గ్రామ సర్పంచ్ జమ్ముల మురళీ కృష్ణ, బీఆర్ఎస్
19.సత్యనారాయణ పురం గ్రామ సర్పంచ్ చిక్కాల గౌతమి, కాంగ్రెస్
20.సుబ్బంపేట గ్రామ సర్పంచ్ కాక సత్యనారాయణ, బీఆర్ఎస్
21.కలివేరు గ్రామ సర్పంచ్ తెల్లం లక్ష్మణ రావు, కాంగ్రెస్
22.కొయ్యూరు గ్రామ సర్పంచ్ కాక రాజు, కాంగ్రెస్
23.చినమిడిసిలేరు గ్రామ సర్పంచ్ శ్యామల సీత, కాంగ్రెస్
24.దేవరపల్లి గ్రామ సర్పంచ్ తెల్లం సుజాత, స్వతంత్ర అభ్యర్థి
25.ఆర్ కొత్తగూడెం గ్రామ సర్పంచ్ తుర్రం రవికుమార్
26.చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ గా పూజారి సామ్రాజ్యం, కాంగ్రెస్ ఎన్నికయ్యారు.






# పొలం గట్టు నుండి పాలనా పీఠం వైపు!!

- - సబ్బితం రైతు నూనె సరోజన-రమేష్



**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 12: (డిడి 9 వార్త)**

రాజకీయాలంటే అధికారం, ఆడంబరం కాదు, రాజకీయాలంటే ప్రజల కష్టాల్లో పాలు పంచుకోవడం, వారి సమస్యలను పరిష్కరించడం అని నమ్మే ఒక సామాన్య కుటుంభం నుండి సబ్బితం గ్రామ నాయకత్వ పగ్గాలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. వీరు పచ్చని పొలమే తమ ప్రపంచంగా బతికిన నూనె సరోజన రమేష్. గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న సరోజన ను, తమ సబ్బితం గ్రామం నుండి గెలిపించుకోవడానికి సబ్బితం ప్రజలు నడుం బిగించారు. నూనె సరోజన రమేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాలంటే, వీరికి ఈ గ్రామానికి ఉన్న అనుబంధం కేవలం వ్యవసాయం అనే కాకుండా ఊరి ప్రజలకోసం ఏదైనా చేయడానికి సిద్ధమవుతారు. సరోజన రమేష్ తన పొలంలో ఎంత కష్టపడతారో, పక్క రైతు కష్టాన్ని కూడా అంతే పంచుకుంటారు. కొత్త సాగు విధానాలు నేర్చుకుని, తోటి రైతులకు ఉచితంగా సలహాలు ఇవ్వడం, పంట నష్టపోతే ధైర్యం చెప్పడం వారికి అలవాటు. గ్రామంలో ఏ చిన్న కుటుంబనికి ఆపద వచ్చినా, మేము ఉన్నామంటూ స్వయంగా ముందుకు వచ్చి సహాయం చేస్తారు. ఎలాంటి రాజకీయ పదవి లేకపోయినా, తాము చేసిన సేవకు మారు మాట్లాడకుండా ప్రజలు శిరస్సు వంచుతారు. మా సరోజనమ్మ రమేష్ ఈ దంపతులు ఎప్పుడూ స్వార్థం చూడలేదు, మా కష్టమే వారి కష్టంగా భావించారు. పది మందికి సాయం చేయాలనే మనస్తత్వమే వారిద్దరిని ఇప్పుడు సర్పంచ్ బరిలో నిలబెట్టింది. వారిని గెలిపిస్తే మా గ్రామం గెలిచినట్టే, అని స్థానిక మహిళలు నమ్మకంతో చెపుతున్నారు. వ్యవసాయంపై ఉన్న దృష్టిని, అనుభవాన్ని గ్రామ పరిపాలనపై కేంద్రీకరించాలని వారిద్దరూ సంకల్పించారు. సర్పంచ్ అభ్యర్థి గా ఆయన ప్రధానంగా దృష్టి సారించిన అంశాలు, కేవలం వాగ్దానాలుగా కాకుండా, ఆచరణ సాధ్యమైన ప్రజా సంకల్పాలుగా కనిపిస్తున్నాయి. గ్రామాన్ని పట్టి పీడిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నీటిని అందించే ప్రణాళికను కూడా సిద్ధం చేస్తాం అన్నారు. గ్రామ ప్రజల మాటలకు హర్షం వ్యక్తం చేస్తూ వారు మాట్లాడారు, గ్రామంలోని ప్రధాన రహదారులు మాత్రమే కాకుండా, మురికివాడల్లోని రోడ్లను కూడా అభివృద్ధి చేసి, వర్షాకాలంలో ప్రజల కష్టాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా కృషి చేస్తానని, రైతులకు అవసరమైన సాంకేతికత, ప్రభుత్వ సాయం అందేలా చూస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. నేను గెలిస్తే, పాలనలో పారదర్శకతకు పెద్ద పీట వేస్తాను, పైసా దుర్వినియోగం కాకుండా, ప్రతి రూపాయి ప్రజల అవసరాలకే వినియోగించేలా చూస్తాను, అవినీతి రహిత పాలనకు సబ్బితం ఒక ఆదర్శంగా నిలవాలి అని నూనె సరోజన రమేష్ తన ప్రచారంలో ఉద్ఘాటిస్తున్నారు. వీరి కష్టం నిస్వార్థంగా చేసిన సేవ, ఆయన మాటల్లోని నిజాయితీ, ఆయన ప్రణాళికల్లోని స్పష్టత ఇవన్నీ సబ్బితం ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. ఈసారి సబ్బితం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో, ఒక రైతుబిడ్డ సర్పంచ్ గా గెలిచి, నూతన అధ్యాయానికి శ్రీకారం చుడతారని గ్రామంలో బలంగా వినిపిస్తోంది. ఆయన విజయం, సబ్బితం ప్రజల నిజాయితీకి, సామాన్య నేతపై నమ్మకానికి దక్కిన గౌరవంగా నిలుస్తుంది అని సబ్బితం గ్రామ ప్రజలు విశ్వనీయంగా నమ్ముతున్నారు.

# పంచాయితీ పోరు- కాంగ్రెస్ జోరు

**చర్ల, డిసెంబర్ 12 (డిడి 9 వార్త )**

చర్ల మేజర్ పంచాయతీ పరిధిలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులు హోరా హోరీగా విస్తృత ప్రచారం నిర్వహించి తమదైన శైలిలో ప్రజల హృదయాల్లో నిలిచేందుకు, ప్రత్యేక ముద్ర వేసేందుకు శతవిధాలా ప్రయత్నించారు. మంగళవారం సాయంత్రం తో ప్రచార పర్వం ముగించుకొని ఎన్నికల ప్రక్రియలోకి అడుగు పెట్టారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం తమ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఉదయం నుండి మొదలైన ఎన్నికల ప్రక్రియలో చర్ల మండల ఓటర్లు చురుకుగా పాల్గొని వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. చర్ల మండలంలోని 26 పంచాయితీలకు ఎన్నికల అధికారులు ఎన్నికలు నిర్వహించారు. సమస్యాత్మకమైన పంచాయతీలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. చర్ల మండలంలోని పలు పోలింగ్ బూతులలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని పోలింగ్ స్టేషన్ల లో కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని, మొబైల్ ఫోన్లు తీసుకురావడం నిషేధమని, వాహనాలను వంద మీటర్ల అవతల నిలుపుకోవాలని అధికారులకు సూచించారు. విధమైన కట్టుదిట్టమైన ఏర్పాట్లు మధ్య ఎన్నికల ప్రక్రియ సజావుగా ముగిసింది. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత నుండి మొదలైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నెమ్మదిగా సాగింది. సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు ఉత్కంఠతకు గురయ్యారు. ప్రజలలో, అభ్యర్థుల్లో, ఓటర్లలోను ఏ పార్టీ వారు విజయం సాధిస్తారో అనే ఉత్సుకత మొదలైంది. శుక్రవారం తెల్లవారుజాము వరకు జరిగిన ఓట్ల లెక్కింపు పూర్తి అయిన వెంటనే ఎన్నికల అధికారులు ఫలితాలు వెల్లడించారు. దీనితో అభ్యర్థులలో ఉత్కంఠతకు తెరపడింది. చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పూజారి సామ్రాజ్యం విజయం సాధించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఈ రెండు ప్రధాన పార్టీల మధ్య జరిగిన హోరాహోరీ పోరులో ఇరు పార్టీల వారు నువ్వా నేనా అన్నట్టు పోటీపడ్డారు. చివరకు 196 ఓట్ల ఆధిక్యంతో కాంగ్రెస్ అభ్యర్థి పూజారి సామ్రాజ్యం విజయం సాధించింది. అనంతరం ఎనిమిదవ వార్డులో విజయం సాధించిన కాపుల కృష్ణార్జునరావును ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు.

చర్ల మేజర్ పంచాయతీలోని మొత్తం ఓట్ల సంఖ్య 4070 కాగా దానిలో చెల్లుబాటు అయినవి 3,862 ఓట్లు, చెల్లుబాటు కానివి 175 ఓట్లు. దీనిలో పూజారి సామ్రాజ్యం 1692 ఓట్లు, సోయం కృష్ణవేణి 1496 ఓట్లు, బేతంచర్ల నర్సవేణి 600 ఓట్లు, గుర్రాల దుర్గాభవాని 41 ఓట్లు, ఎట్టి ఆమని 33 ఓట్లు సాధించారు.

